APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 06-11-2024 | సంపుటి : 15 | సంచిక : 124 | పేజీలు : 12 | వెల : 5/-



**సీపీఐ వేడుకలను జయప్రదం చేయాలి**

8లో



**గిరిజనుల హక్కుల కోసం పోరాడాలి**

6లో

# రేవంత్ పనిలో ఉత్తమ్?



- సీఎం పదవి నుంచి దించే స్కెచ్‌లో బిజీ
- తెలంగాణలో హాట్‌టాపిక్‌గా రేవంత్ కుర్చీ
- ఢిల్లీకి చక్కర్లు కొట్టినా రాహుల్ దర్శనం కరువు
- దీని వెనుక ఓ నేత ఉన్నాడన్న చర్చ సంచలనం

2లో



# కేటీఆర్ ఫట్!

## బీఆర్ఎస్ ఉపనేత అరెస్ట్‌కు రంగం సిద్ధం?

- స్పాట్ ఫిక్స్ చేసిన రేవంత్‌రెడ్డి
- 144 సెక్షన్ అందులో భాగమే
- రంగంలోకి ఈడీ కూడా!



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో ఏడాది కాలంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. మాటల తూటాలు పేలుతున్నాయి. ఎవరూ వెనక్కు తగ్గడం లేదు. ఈ క్రమంలో రెండు మూడుసార్లు మాటలు చేతల వరకూ వెళ్లాయి. ఇక పది నెలల క్రితం సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన కొన్ని అక్రమాలపై విచారణ కమిషన్ వేశారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ విచారణ జరుగుతోంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ అంశం సంచలనం రేపింది. ఇంకోవైపు గొర్రెల పంపిణీ కుంభకోణం వెలుగు చూసింది. తర్వాత ఫార్ములా వన్ కోసం అనుమతి లేకుండా

మిగతా 2వ పేజీలో...

# సర్కారుపై మల్లన్న తీన్మార్!



- మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందట!
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు
- బీజేపీతో రాష్ట్ర మంత్రి టచ్‌లో ఉన్నట్టు చెప్పిన మల్లన్న

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఒక మంత్రి కేంద్రంలో ఉన్న బీజేపీతో టచ్ లో ఉన్నట్టు మాకు సమాచారం ఉందని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తరువాత

మిగతా 2వ పేజీలో...



# రేటు తగ్గిందని గేటుకు తాళం!

- ఖమ్మం మార్కెట్లో రైతుల ఆందోళన
- సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన
- కాంటాల నిర్వహణను అడ్డుకున్న కర్షకులు
- ప్రైవేటు విక్రయాలు 5,200 మెట్రిక్ టనులు
- సీసీఐ కొనుగోళ్లు 178 మెట్రిక్ టన్నులే

2లో



# పెద్ద మేడమ్.. ఇదేం పద్ధతి!

2లో

- సీఎస్ శాంతికుమారి తీరుపై ఐఏఎస్‌లో అసహనం
- ఆకస్మిక సెలవుపై వెళ్లడంపై చర్చనీయాంశం

# వరంగల్ - 2050 విజన్!

- ఓరుగల్లు అభివృద్ధిపై సర్కార్ ఫోకస్
- నగరాభివృద్ధిపై సమీక్షా సమావేశం
- మాస్టర్ ప్లాన్, ఇతర అంశాలపై చర్చ
- మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు మోక్షం
- ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డు పనులపై ఆదేశం
- అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్‌పైనా దృష్టి
- భద్రకాళి చెరువులో పూడికతీత పనులు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న వరంగల్ పై తెలంగాణా సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఓరుగల్లు వాసులకు శుభవార్త చెప్పింది. వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ తో పాటు అనేక కీలక అంశాలను చర్చించారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్,భద్రకాళిటెంపుల్ అభివృద్ధి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్ టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు.

**మామునూరు ఎయిర్‌పోర్ట్‌పై శుభవార్త**

ఇక వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగనున్నాయని కూడా చెప్పారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను

మిగతా 2వ పేజీలో...



# ఆటోవాలా జిందాబాద్

- ఆటోడ్రైవర్ల ధర్నాకు మద్దతుగా ఆటో ఎక్కిన కేటీఆర్
- ఆటోవాలాల పరిస్థితి దారుణంగా ఉందన్న కేటీఆర్
- ఆటో డ్రైవర్లకు నెలకు 5 వేలు ఇవ్వాలని డిమాండ్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూట్ మార్చారు. తెలంగాణ ప్రభుత్వాన్ని నిత్యం టార్గెట్ చేస్తున్న కేటీఆర్ రాష్ట్రంలో విభిన్న వర్గాల వాళ్ళు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్న పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులతో తాము దారుణంగా నష్టపోయామని ఆటో డ్రైవర్లు చేస్తున్న నిరసనలకు మద్దతు తెలిపారు మాజీ మంత్రి కేటీఆర్. ఈ ఆందోళనలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటోలో ప్రయాణించారు. తద్వారా ఆటో డ్రైవర్లకు తన మద్దతును ప్రకటించారు. ఇక కేటీఆర్ తో పాటు ఆటో కార్మికుల మహా ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు కూడా ఆటోలలోనే చేరుకుని ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఇందిరా పార్క్ దగ్గర ధర్నాచౌక్ లో ఆటో డ్రైవర్స్, ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ జేఏసీ నిర్వహించిన మహా ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో...



# ఇదేం దారుణం!

- ప్రభుత్వ ఉద్యోగుల పేరిట రుణాలు
- డబ్బులు కాజేసిన ఎస్‌బీఐ మేనేజర్ సైదా
- ఉద్యోగుల అకౌంట్ నుంచి ఈఎంఐలు వసూలు
- డబ్బులు మాయంపై నివ్వెరబోయిన బాధితులు
- సూర్యాపేట ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట ఆందోళన

2లో

# విలేకరి పట్ల ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ అనుచిత వ్యాఖ్యలు

- వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో చోటుచేసుకున్న సంఘటన
- ఖండించిన డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి
- క్షమాపణ చెప్పాలన్న రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



మంగళవారం వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన తెలంగాణ పోరాట యోధుల సంఘం సమావేశ కవరేజీ చేయడానికి వారి ఆహ్వానం మేరకు వెళ్లిన ఎన్ఎస్‌టీవీ రిపోర్టర్‌ను, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అవహేళనగా మాట్లాడిన తీరు చాలా బాధకరం అని డీజేఎఫ్ నాయకులు ఖండిరచారు. సాటి మనిషిని గౌరవించడం తెలియని వ్యక్తి ఓ గౌరవనీయ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఉండటం సిగ్గుచేటని డీజేఎఫ్ జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులు మండిపడ్డారు. సాటి పాత్రికేయులకే గౌరవాన్ని ఇవ్వని వారు సమాజన్ని ఎలా గౌరవిస్తారని. చిన్న పత్రికలని,చిన్న ఎలక్రానిక్ మీడియా అని తక్కువ చేసి మాట్లాడటం పత్రిక రంగానికే అవమానం అని వారు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే వారే రిపోర్టర్ అని చిన్న, పెద్ద తేడా ఏంటో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చెబితే బాగుంటుందని డీజేఎఫ్ నాయకులు అన్నారు.

**వెంటనే క్షమాపణ చెప్పాలి**

వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన తెలంగాణ పోరాట యోధుల సంఘం సమావేశ కవరేజీ చేయడానికి వారి ఆహ్వానం మేరకు వెళ్లిన ఎన్ఎస్‌టీవీ రిపోర్టర్‌ను, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అవహేళనగా మాట్లాడిన తీరు చాలా బాధాకరమని వెంటనే బాధిత విలేఖరికి వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు క్షమాపణ చెప్పాలని లేదంటే డీజేఎఫ్ తరపున తగిన గుణపాఠం చెబుతామని డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్ ఏఒక్కరి సొత్తు కాదని, ప్రజల కోసమే పనిచేసే పాత్రికేయులదనీ, ఇందులో చిన్నా,పెద్ద తారతమ్యం లేదనే విషయాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుర్తించుకోవాలన్నారు. సిండికేట్ పాత్రికేయ అహంకారపూరిత యూనియన్ నాయకుల కాలం చెల్లిందని, ప్రతీ మనిషిని గౌరవించే సంస్కృతి నేర్చుకోవాలని ఈ సందర్భంగా వారు హితవు పలికారు. వెంటనే బాధిత పాత్రికేయునికి క్షమాపణ చెప్పాలని లేదంటే గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా డీజేఎఫ్ నాయకులు అన్నారు.

# ఇదేం దారుణం!

- ప్రభుత్వ ఉద్యోగుల పేరిట రుణాలు
- డబ్బులు కాజేసిన ఎస్‌బీఐ మేనేజర్ సైదా
- ఉద్యోగుల అకౌంట్ నుంచి ఈఎంఐలు వసూలు
- డబ్బులు మాయంపై నివ్వెరబోయిన బాధితులు
- సూర్యాపేట ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట ఆందోళన



**నీలగిరివార్త- సూర్యాపేట టౌన్:**

సూర్యాపేట ఎస్బిఐ హైవే బ్రాంచ్ లో మేనేజర్ గా 2023 జనవరి నుంచి పనిచేసిన సైదా అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా లో ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసి పర్సనల్ రుణాలు ఇస్తామని చెప్పి సాలరీ స్టేట్ మెంట్ లు తీసుకుని దాదాపుగా 33 మందికి ప్రతి ఒక్కరికి 15 లక్షల వరకు రుణం మంజూరు చేశారు. తరువాత వారి వారి ఖాతాలో జమ చేశారు. కాని వెంటనే వారి ఖాతాల నుండి తన ఖాతాలోకి బదిలీ చేసుకున్నారు. మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి ఉద్యోగులు రుణం గురించి అడిగితే మీ ఖాతాలలో తప్పుగా పడిందని, రుణం రాలేదని అన్నారు. తరువాత కొన్ని నెలలు 33మంది రుణాలకు సంబంధించిన ఈఎమ్ఐలు తానే చెల్లించి ఎవరికి అనుమానం రాకుండా వ్యవహారం నడిపించారు. తరువాత జూన్ 2023లో సదరు మేనేజర్ మీద గతంలో పనిచేసిన రామాంతపూర్ బ్రాంచ్ లో చేసిన ఇటువంటి ఫ్రాడ్ లు బయటకు రావడంతో అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో సూర్యాపేటలో జరిగిన మోసం కూడా బయటకు వచ్చింది. అప్పటి నుండి ఉద్యోగుల జీతాల నుండి ఈఎమ్ఐలు నెలకు 20వేల నుండి 30వేల వరకు కట్ అవడంతో ఉద్యోగులు భయాందోళన చెందారు. సూర్యాపేట ఎస్బిఐ ఆర్ఎమ్‌కు ఫిర్యాదు చేయడంతో వారు స్థానిక పోలీసు స్టేషను నందు మోసపూరిత ఆర్థిక నేరాల కింద కేసు నమోదు చేశారని, దర్యాప్తు జరుగుతుందని ఎస్బిఐ రీజనల్ మేనేజర్ తెలిపారు. తమ ఖాతాలలో రుణాలు మంజూరు చేసినట్లు చూపించి వాటిని స్వాహా చేసిన మేనేజర్ పై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని, తమ జీతాల నుండి ఇఎమ్ లు కట్ చేయడం నిలిపివేయాలని బాధితులు డిమాండ్ చేశారు. బాధితులలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు వున్నారు. ఎస్బిఐ ఎజిఎమ్ కు కూడ తాము ఫిర్యాదు చేశానని బాధితులు తెలిపారు.

# వరంగల్ - 2050 విజన్!

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని ఆదేశిం చారు. 2050-విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్టు తెలిపారు.

**ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డు పనులపై ఆదేశం**

ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికనచేపట్టాలనిఅధికారుల్ని ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలన్నారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

**భద్రకాళి చెరువులో పూడిక తీత**

382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందిలేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు.ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తంగా వరంగల్ అభివృద్ధిపై నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలతో ఓరుగల్లు వాసులలో హర్షం వ్యక్తం అవుతుంది.

# రేవంత్ పనిలో ఉత్తమ్?

- సీఎం పదవి నుంచి దించే స్కెచ్‌లో బిజీ
- తెలంగాణలో హాట్‌టాపిక్‌గా రేవంత్ కుర్చీ
- ఢిల్లీకి చక్కర్లు కొట్టినా రాహుల్ దర్శనం కరువు
- దీని వెనుక ఓ నేత ఉన్నాడన్న చర్చ



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అత్యంత హాట్ టాపిక్ ఏదైనా ఉందంటే అదిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీట్ ఊస్ట వడం! రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రి రాబో తున్నారని, సీఎం రేవంత్ రెడ్డిని వచ్చే ఏడాది జూన్ తర్వాత ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పిస్తారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన జోస్యం చెప్పిన విశయం తెలిసిందే! ఏడు సార్లు ఢిల్లీకి సీఎం రేవంత్ వెళ్తే కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ అపాయిం ట్మెంట్ ఇవ్వలేదని పేర్కొంటూ ప్రియాంక నామి నేషన్ కు వెళ్లినా కూడా రాహుల్ దర్శన భాగ్యం దక్కలేదని ఏలేటి చేసిన వాఖ్యలు ఇప్పుడు దుమారం లేపడమే కాకుండా కొత్త చర్చకు దారితీశాయి. అయితే, దీని వెనుక ఓ నేత ఉన్నాడని చర్చ జరుగు తోంది. సీఎంను మారుస్తున్నారనే ప్రచా రం ఇప్పుడు తెలంగాణలో తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. బీజేఎల్పీ నేతగా కాంగ్రెస్ సర్కారు టార్గెట్ గా ఆరోపణలు చేయడంలో, బీజేపీలో ఓవర్ స్పీడ్ గా వెళ్లాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అనుకోవడం లో వింత ఏమీ లేనప్పటికీ ఏకంగా ఢిల్లీ అధిష్టానం నుంచే సోర్స్ వస్తోందనే చెప్పడం వెనక రీజన్ ఏంటనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఏలేటికి కాంగ్రెస్ మూలాలు ఉండటం ఆసక్తిని రేకెత్తిస్తున్న అంశం. కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన ఏలేటి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ కండువా కప్పుకొన్నారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలుపొంది, తదుపరి పార్టీ ఫ్లోర్ లీడర్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఏలేటీకి ఢిల్లీలో గట్టి సోర్సు ఉందనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు రేవంత్ రెడ్డి సీఎం సీటుకు ఎసరు పెట్టడం చర్చలో ఇంకో టాక్ వినిపిస్తోంది. రేవంత్ రెడ్డి వర్గాల విశ్లేషణల ప్రకారం, ఏలేటి కామెంట్ల వెనుక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారట. పదేపదే ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరును ఏలేటి తలుస్తుండటమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి మధ్య గతంలో అవినాభావ సంబంధాలు ఉండేవని కూడా వారు పేర్కొంటున్నారు. ఏలేటీతో మాట్లాడించేది ఉత్తమ్ కుమార్ రెడ్డే అనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో చేస్తున్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తికర కామెంట్లను కూడా రేవంత్ రెడ్డి వర్గం ప్రచారంలో పెట్టింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లను ఓవర్ టేక్ చేయాలని మహేశ్వర్ రెడ్డి భావిస్తున్నారని అంటున్నారు. తరుచూ చిట్ చాట్ల పేరుతో ఆయన చేస్తున్న ఆరోపణలు దీనికి తార్కాణమని అంటున్నారు. మొత్తంగా నిత్యం ఏదో రకంగా సంచలన వాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తూ మీడియాను తన వైపునకు తిప్పే ప్రయత్నం చేస్తున్న ఏలేటి ఇటు స్వపక్షం అటు ప్రతిపక్షంలోనూ హాట్ టాపిక్ అవడం గమనార్హం.

# రేటు తగ్గిందని గేటుకు తాళం!

- ఖమ్మం మార్కెట్లో రైతుల ఆందోళన
- సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన
- కాంటాల నిర్వహణను అడ్డుకున్న కర్షకులు
- ప్రైవేటు విక్రయాలు 5,200 మెట్రిక్ టనులు
- సీసీఐ కొనుగోళ్లు 178 మెట్రిక్ టన్నులే
- పత్తి కొనుగోళ్లలో దళారుల దందా



**ఖమ్మం- నీలగిరివార్త ప్రతినిధి :**

పత్తి కొనుగోళ్లపై రైతులు కన్నెర్ర చేశారు. కనీస మద్దతు ధర క్వింటా రూ.7,521 ఉండగా ఐదువేలకు మించి కొనుగోలు చేయకపోవడంతో కడుపు మండిన రైతులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పత్తి మార్కెట్లో ధర్నా నిర్వహించారు. తొలుత పత్తి మార్కెట్లోకి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. గేటు ముందు భారీ ధర్నా నిర్వహించారు. తర్వాత మార్కెట్లోకి పెద్ద సంఖ్యలో వెళ్లిన కార్యకర్తలు, నాయకులు పత్తి కాంటాలను అడ్డుకున్నారు. సిపిఐ రైతు సంఘం నాయకులు ఏ రైతును పలకరించినా కన్నీటి పర్యంతం అవుతూ తమ వ్యధను వివరించారు. ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదని, అనేక వ్యయ ప్రయసాలకొచ్చి పత్తిని మార్కెట్కు తీసుకు వస్తే అడ్డంగా అడుగుతున్నారని వాపోయారు. క్వింటా ఐదు వేలకు మించి కొనుగోలు చేయడం లేదని తెలిపారు. మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన నాటి నుంచి ఇంత వరకు ఒక్క రోజు కూడా మద్దతు ధర రూ.7,521 క్వింటా పత్తి కూడా కొనుగోలు చేయలేదని రైతులు తెలిపారు. రైతులు, సిపిఐ కార్యకర్తలు కాంటాలను నిలిపివేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. వ్యవసాయ మార్కెట్లో కార్యకలాపాలు స్తంభించాయి.

**పత్తి కొనుగోళ్లలో దళారుల దందా : బాగం**

పత్తి కొనుగోళ్లలో దళారుల దందా రైతులను తీవ్ర నష్టాలకు, కష్టాలకు గురి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తి మార్కెట్లో ఆందోళన చేస్తున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దళారుల చేతిలో వ్యవసాయ మార్కెట్ బంధీ అయిందని సిసిఐ కీలు బొమ్మగా మారిందన్నారు. ఖమ్మం మార్కెట్లో ఇప్పటి వరకు ప్రైవేటు వ్యాపారులు 5,200 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే సిసిఐ కొనుగోలు చేసింది కేవలం 178 మెట్రిక్ టన్నులు మాత్రమేనని హేమంతరావు తెలిపారు. పత్తి ఎక్కువగా పండించే ప్రాంతాలలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో 199700 ఎకరాలలో ఈ ఏడాది పత్తి పంటను సాగు చేశారని అతివృష్టి, అననుకూల వాతావరణ పరిస్థితులలో దిగుబడులు కనిష్ట స్థాయికి పడిపోయి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైందని, పత్తిని మార్కెటు తెస్తే క్వింటా నాలుగైదు వేల నుంచి కొనుగోలు చేయడం లేదని హేమంతరావు తెలిపారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక క్వింటా కూడా ఏడువేల రూపాయలకు మించి కొనుగోలు చేయలేదంటే రైతాంగం పట్ల ప్రభుత్వ వైఖరి అవగతవవుతుందన్నారు. సిసిఐలో దళారుల హవా కొనసాగుతుందని రైతుల వద్ద పత్తి కొనేందుకు కొర్రీలు పెడుతున్న సిసిఐ దళారుల వద్ద నుంచి కొనేందుకు ఎటువంటి పేచీలు పెట్టడం లేదన్నారు. పత్తి పండించే ప్రాంతాలలో సిసిఐ కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం మార్కెట్ లో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పత్తి కొనుగోళ్లను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు.

**జెసి హామీతో ఆందోళన విరమణ**

పత్తికి గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకుంటామని జెసి హామీ ఇవ్వడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులుకొనుగోల విరమించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెంచుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి రైతుల సమస్యలను వివరించారు. సిఐ దామాల రమేష్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, నాయకులు అడపా రామకోటయ్య, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వీరభద్రం, కూచిపూడి రవి, ఏసు, మల్లికార్జున్, శంకర్రావు, ఏనుగు గాంధీ, రామకృష్ణ, సాంబశివరెడ్డి, శశిధర్, శ్రావణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఫస్ట్!

మొదటిపేజీ తరువాయి..

రూ.55 కోట్లు కేటాయించిన విషయమై విచారణ జరుగుతోంది. అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల సియోల్ వెళ్లిన మంత్రివర్గ బృందంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అక్కడే సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల విషయంలో దీపావళికి ముందే ఒకటి నుంచి తొమ్మిది వరకు అరెస్టులు ఉంటాయని తెలిపారు. రెండు మూడు రోజుల్లోనే జరుగుతాయని ప్రకటించారు. కానీ, దీపావళికి ముందు జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ అంటూ హడావుడి చేసినా ఆ బాంబు పెద్దగా పేలలేదు. ఈ క్రమంలో తాజాగా కేటీఆర్ అరెస్టు ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్‌లో 144 సెక్షన్ విధించడం ఇందుకు సంకేతమని ప్రచారం చేస్తున్నారు.

**ఒకటి రెండు రోజుల్లో కేటీఆర్ అరెస్ట్?**

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే ఒకటి రెండు రోజుల్లో బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి అరెస్ట్ అవుతారని అంచనా వేస్తున్నారు. అయితే అరెస్ట్ అయ్యే నేత ఎవరు అన్నది మాత్రం క్లారిటీ లేదు. చాలా మంది కేటీఆర్ అరెస్ట్ అవుతారని పేర్కొంటున్నారు. ఫార్ములా వన్ కోసం అప్పట్లో కేటీఆర్ ఓ విదేశీ సంస్థకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రూ.55 కోట్లు కేటాయించారు. ఈ విషయంలో ఆర్థిక కార్యదర్శిని విచారణ చేసిన ప్రభుత్వం ఇందుకు కేటీఆర్ బాధ్యుడని గుర్తించింది. అక్రమంగా నిధులు కేటాయించినట్లు నిర్ధారణ కావడంతో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

**144 సెక్షన్ అందుకే?**

హైదరాబాద్‌లో ప్రభుత్వం దీపావళి వేళ 144 సెక్షన్ విధించింది. ఈమేరకు సీపీ సీవీ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. నలుగురుకన్నా ఎక్కువ కలిసి తిరిగినా, గుమికూడినా అరెస్టు చేస్తామని, ధర్నాలు, నిరసనలు, పబ్లిక్ మీటింగ్‌కు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఇందిరా పార్కు వద్ద మాత్రమే ధర్నాకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత అరెస్ట్ కోసమే ఈ ఆంక్షలన్న ప్రచారం జరుగుతోంది.



**రంగంలోకి ఈడీ దిగేనా?**

ఇదిలా ఉంటే విదేశీ సంస్థకు రూ.55 కోట్లు కేటాయించిన విషయమై ఈడీ విచారణ జరిపింది. ఈడీ ఎదుట హాజరైన మాజీ కార్యదర్శి అరవింద్ కుమార్ కేటీఆర్ ఆదేశం మేరకే రూ.55 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ అరెస్ట్‌కు సీఎం రేవంత్‌రెడ్డి స్పాట్ ఫిక్స్ చేసినట్లుప్రచారం జరుగుతోంది. అయితే ఈడీ అరెస్ట్ చేస్తుందా? రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసిన తర్వాత ఈడీ కస్టడీలోకి తీసుకుంటుందా? అన్న చర్చ కూడా జరుగుతోంది.



# పెద్ద మేడమ్.. ఇదేం పద్ధతి!

- సీఎస్ శాంతికుమారి తీరుపై ఐఏఎస్‌లో అసహనం
- ఆకస్మిక సెలవుపై వెళ్లడంపై చర్చనీయాంశం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వ్యవహారశైలి ఐఏఎస్ వర్గాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆకస్మికంగా విదేశీ పర్యటనకు వెళ్లిన సీఎస్ మరొకరికి ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఎసి) ఇవ్వకుండానే అమెరికా వెళ్లడంపై ఆ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఐఏఎస్‌లకు అధిపతిగా ఉన్న సీఎస్ ఇలా వ్యవ హరించడం ఏంటన్నఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యం. సం-ప్రసాధారణంగా విదేశాలకు వెళ్లినప్పుడు మరో సీనియర్ ఐఏఎస్ అధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలను సీఎస్ అప్పగించాల్సి ఉంటుంది. అయితే అలాంటిదేమీ లేదని, ఎవరికీ లేని నిబంధనలు ఈ ఉన్నతాధికారికి ఎలా వర్తిస్తాయని ఐఏఎస్‌లు ప్రశ్నిస్తున్నారు. ఈ నెల 7 లేదా 8 తేదీల్లో శాంతి కుమారి తిరిగి రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని, అప్పటివరకు భారీగా ఫైళ్లు పేరుకు పోతాయని, తద్వారా రాష్ట్రానికి సంబంధించిన పాలనవ్యవస్థపై ప్రభావం ప డుతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. నిబంధనలు అందరికీ ఒకే మాదిరిగా ఉండాలని పలువురు ఐఏఎస్‌లు అభిప్రాయపడుతున్నారు. కిందిస్థాయి ఐఏఎస్‌లు, అధికారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకునే ఉన్నతాధికారే ఇలా నిబంధనలు అతిక్రమిస్తే మిగతా ఐఏఎస్‌ల్లో చులకనభావం నెలకొంటుందని వారు పేర్కొంటున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదని, ప్రస్తుతం మాత్రం తాము ఈ ఉన్నతాధికారి అపాయింట్మెంట్ కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తాము నిర్వర్తించే శాఖలకు సంబంధించి ఆ ఉన్నతాధికారి సంతకాల కోసం రోజుల తరబడి వేచిచూడాల్సి వస్తోందని పలువురు అధికారులు వాపోతున్నారు. ఇదిలావుండగా గత ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ సీఎస్‌గా శాంతి కుమారినే సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం తీసుకుంటున్న పాలనా పరమైన కీలక నిర్ణయాల అమలులో సీఎస్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీనిపై ముఖ్యమంత్రి గుర్రుగా ఉన్నారని కూడా ఐఏఎస్ వర్గాల్లో మరో చర్చ సాగుతోంది.

# ఆటోవాలా జిందాబాద్

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడిన ఆయన రాష్ట్రంలో ఆటోవాలాల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. తాను ధర్నా చౌక్ దగ్గరకు ఆటోలో వచ్చానని పేర్కొని, తాను ఎక్కిన ఆటో డ్రైవర్ తమ జీవితాలను ఉచిత బస్సు ప్రయాణం ఏ విధంగా దారుణంగా చేసిందో చెప్పారని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ హయాంలో ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు**

లక్షలమంది ఆటో డ్రైవర్ల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉందని పేర్కొన్న కేటీఆర్ గతంలో రాహుల్‌గాంధీ ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు .తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కూడా మొదలయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు.

**నెలకు 5 వేలు ఇవ్వాలి**

ప్రస్తుత పరిస్థితులలో ఆటో డ్రైవర్లు చనిపోకుండా ఉండాలంటే సంవత్సరానికి 12,000 కాదు నెలకు 5000 రూపాయలు ఇవ్వాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆటోలు, రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇక ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ జేఏసీ నిర్వహించిన ఈ ధర్నాకు సీఐటీయు,ఎఐసియూటీ, బీఆర్టియు,టీయుసిఐ,జీయుసిఐ, యుటిఏడిడబ్ల్యూఎ, టీపీడిఎస్ లాంటి కార్మిక సంఘాలు మద్దతు తెలిపి ఈ మహా ధర్నాలో పాల్గొన్నారు.

# సర్కారుపై మల్లన్న తీన్మార్!

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చబోతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే నల్లగొండ సమావేశంలో జిల్లా రెడ్డి ఎమ్మెల్యేలపై కూడా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు మల్లన్న. రెడ్డీలు బీసీల ఓట్లతో గెలిచారని పేర్కొన్నారు. తాజాగా ఓ రాష్ట్ర మంత్రి పై సెన్సేషన్ కామెంట్స్ చేసారు. ఢిల్లీ నుంచి ఉన్నటువంటి సమాచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రం నుంచి ఓ మంత్రి భారతీయ జనతా పార్టీ టచ్ లోకి పోయిండనేది సమాచారం. ఇది ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వాన్ని కూల్చి మహారాష్ట్ర ఎన్నికల తరువాత వచ్చే ఫలితాల తరువాత ఈ దుకాణం పెడుతారట. గతంలో ఏక్‌నాథ్ షిండేలా అలా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు బుధవారం 6-11-2024 05



## నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో పొలం పిలుస్తుంది





సరే దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 5..

పెద్ద దోర్నాల మండలం నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన, మినుము,మిరప, జొన్న పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పి ఎం ఎఫ్ బి వై పథకం కింద శనగ, మినుము, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప, పంటల కు పంటల బీమా పథకం, ర బి 2024 క్రింద రైతులు ప్రీమియం చెల్లించడానికి 15-12-2024 ఆఖరి తేదీ కావున రైతులందరూ తప్పనిసరిగా ఈ పథకం ఉపయోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ. చైతన్య కుమార్,ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు బాషా, దూదేకుల బిసి మండల అధ్యక్షుడు దర్గయ్యకు ఘన సన్మానం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 5.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం,నూరు బాషా,దూదేకుల బిసి,ముస్లిం సంక్షేమ సంగం పెద్ద దోర్నాల మండల అధ్యక్షుడు దూదేకుల. ధర్గయ్య ను, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మాబు, మౌలాలి, రసూల్, ఖాన్, తదితరులు పూల మాలలతో, శాలువలతో, ఘనంగా మంగళవారం సన్మానించారు. నూరు బాషా,దూదేకుల. బిసి, ముస్లిం సంక్షేమ సంఘం పెద్ద దోర్నాల మండల అధ్యక్షుడు దూదేకుల. దర్గయ్య మాట్లాడుతూ నాకు ఈ పదవినిచ్చిన నూరు బాషా దూదేకుల బీసీ, ముస్లిం సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను ఇంతగా సన్మానించిన టిడిపి నాయకులు,షేక్ మాబు, మౌలాలి, రసూల్, ఖాన్, లకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## పొగాకు ఉత్పత్తులు, వీటి వలన వచ్చు చెడు పరిణామాల గురించి అవగాహన





పెద్ద దోర్నాల నవంబర్ 5.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం, చింతల పి హెచ్ సి నందు వైద్యాధికారి, డాక్టర్ యగ్నిక్ ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తు లు వాటి వలన కలిగే చెడు పరిణామాలను గురించి గిరిజన ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల పీ.హెచ్. సి. వైద్యాధికారి, డాక్టర్ యగ్నిక్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన వచ్చే చెడు పరిణామాలను గురించి.గీ జన ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పొగాకు ఉత్పత్తులు వాడుట వలన, నోటి క్యాన్సర్, లంగు క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్, గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఏ.ఎన్.ఎం.లు, ఆశలు, విస్తృతంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించామన్నారు. ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గిరిజన ప్రజలకు తెలియజేశామన్నారు. మరియు గిరిజన ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించామన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు వ్యాధి, మెదడు వాపు వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఇంటికి సర్వే ద్వారా తెలియజేశామన్నారు. నీళ్లు నిల్వ ఉంటే లార్వా లు ఉంటాయన్నారు. కావున నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యగ్నిక్, పి.హెచ్. ఎన్.పి. సూర్య కుమారి, సబ్ యూనిట్ ఆఫీసర్. సిహెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కె.ఇజ్రాయేలు,మలేరియా సూపర్వైజర్. కే. సత్యనారాయణరెడ్డి. ఎం. పి. హెచ్.ఏ.( ఎం ), జంకె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏఎన్ఎం, ఆశలు, వైద్య సిబ్బంది, గిరిజన ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ నిర్మించడమే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- గత వైసిపి ఒక గుంత కూడా పూడ్చలేదు**

**- ఎమ్మిగనూరు నుంచి కర్నూల్ బళ్లారి నేషనల్ హైవే కు తొలి అడుగు**

**- వైసిపి 11 మంది క్రికెట్ టీం ఉంది.. రానున్న రోజుల్లో షటిల్ టీ అవుతుంది**

**- వైసిపి విష ప్రచారాలతో జాగ్రత్తగా ఉండాలి**

**- రోడ్డునిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (05 నవంబరు)

ఎమ్మిగనూరు పట్టణం గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలు లేవని, గుంతల లేని ఆంధ్రప్రదేశ్ గా నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు కర్నూలు జిల్లా ఎమ్మినూరు పట్టణంలోని వివిధ రహదారి నిర్మాణ రోడ్డు పనులను ఎమ్మెల్యే అటహాసంగా ప్రారంభించారు శివ సర్కిల్ నుండి ఎద్దుల మార్కెట్ మీదుగా కర్నూల్ బైపాస్ రోడ్డు వరకు ర్యాలీగా వచ్చి రోడ్డు పనులను జేసీబీ ద్వారా ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2014 నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన రోడే 2024 ఎమ్మెల్యేగా ఈరోజు రోడ్డ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా సీఎం చంద్రబాబు నాయుడు గుంతల రోడ్ల నిర్మాణానికి 200 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఎమ్మిగనూరు నుంచి కర్నూల్ బళ్లారి నేషనల్ హైవే ఏర్పాటుకు తొలి అడుగు పడిందని తెలిపారు వైసీపీ విష ప్రచారాలు చేస్తుందని 51 నుంచి 11కు ప్రజలు దించారని ప్రస్తుతం వైసీపీ క్రికెట్ టీం ఉందని రానున్న రోజుల్లో షటిల్ టీం అవుతుందని విమర్శించారు వైసీపీ విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఇందులో భాగంగానే దీపావళికి దీపం పథకాన్ని ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించినట్లు తెలిపారు. త్వరలోనే ఎమ్మిగనూరులో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి బీబీ మోహన్ రెడ్డి ల విగ్రహాలను ఏర్పాటుకు కృషిస్తున్నట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీలో డ్రామాల ఆర్టిస్టులు వారి పని అయిపోయిందన్నారు టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

**మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపు**





ఖమ్మం (రఘునాదపాలెం), నవంబర్5:

పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక పువ్వాడ. ఉదయ్ కుమార్ నగర్ గ్రామ పంచాయితీలో సిపిఎం రఘునాదపాలెం మండల 4వ మహాసభ మండల నాయకులు షేక్.రహీం, మంగా, కుమార్ ల అధ్యక్షతన జరిగింది. మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపికైన సిపిఎం శ్రేణులు హాజరైయ్యారు. మహాసభ ప్రారంభానికి ముందు పువ్వాడ నగర్ లో సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకులు షేక్. జానిమియ ఎగురవేసి స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవడం లేదని వారు ఆరోపించారు. హామీల అమలుకు పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని,పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి గత మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టాడు. అనంతరం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడిందని, భవిష్యత్ లో మండలంలో సిపిఎం బలోపేతానికి కార్యకర్తలు అందరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, నవీన్ రెడ్డి, ప్రజా కవి దేవేంద్ర, ఎర్ర శ్రీనివాసరావు,దొంగల తిరుపతిరావు, తుమ్మ విష్ణువర్ధన్,పిన్నీటి రమ్య, జబ్బర్, ఎస్ కె వి ఏ మీరా, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం, అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, బండారు యాకయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కూచిపూడి నరేష్ గ్రామ కార్యదర్శి కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లలో దగాపై రైతన్న కన్నెర్ర

**సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కు తాళాలు**

**కాంటాలను అడ్డుకున్న రైతులు**

**ప్రైవేటు వ్యాపారులు 5,200 మెట్రిక్ టన్నులు**

**సిసిఐ కొన్నది 178 మెట్రిక్ టన్నులు**

**పత్తి కొనుగోళ్లలో దళారుల దందా**

**చేతులేత్తేసిన సిసిఐ**





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 5:

పత్తి కొనుగోళ్లపై రైతులు కన్నెర్ర చేశారు. కనీస మద్దతు ధర క్వింటా రూ.7,521 ఉండగా ఐదువేలకు మించి కొనుగోలు చేయకపోవడంతో కడుపు మండిన రైతులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పత్తి మార్కెట్లో ధర్నా నిర్వహించారు. తొలుత పత్తి మార్కెట్లోకి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. గేటు ముందు భారీ ధర్నా నిర్వహించారు. తర్వాత మార్కెట్లోకి పెద్ద సంఖ్యలో వెళ్లిన కార్యకర్తలు, నాయకులు పత్తి కాంటాలను అడ్డుకున్నారు. సిపిఐ రైతు సంఘం నాయకులు ఏ రైతును పలకరించినా కన్నీటి పర్యంతం అవుతూ తమ వ్యధను వివరించారు. ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదని, అనేక వ్యయ ప్రయసాలకొచ్చి పత్తిని మార్కెట్కు తీసుకు వస్తే అడ్డంగా అడుగుతున్నారని వాపోయారు. క్వింటా ఐదు వేలకు మించి కొనుగోలు చేయడం లేదని తెలిపారు. మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన నాటి నుంచి ఇంత వరకు ఒక్క రోజు కూడా మద్దతు ధర రూ.7,521 క్వింటా పత్తి కూడా కొనుగోలు చేయలేదని రైతులు తెలిపారు. రైతులు, సిపిఐ కార్యకర్తలు కాంటాలను నిలిపివేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. వ్యవసాయ మార్కెట్లో కార్యకలాపాలు స్తంభించాయి.

**పత్తి కొనుగోళ్లలో దళారుల దందా :బాగం**

పత్తి కొనుగోళ్లలో దళారుల దందా రైతులను తీవ్ర నష్టాలకు, కష్టాలకు గురి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తి మార్కెట్లో ఆందోళన చేస్తున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దళారుల చేతిలో వ్యవసాయ మార్కెట్ బంధీ అయిందని సిసిఐ కీలు బొమ్మగా మారిందన్నారు. ఖమ్మం మార్కెట్లో ఇప్పటి వరకు ప్రైవేటు వ్యాపారులు 5,200 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే సిసిఐ కొనుగోలు చేసింది కేవలం 178 మెట్రిక్ టన్నులు మాత్రమేనని హేమంతరావు తెలిపారు. పత్తి ఎక్కువగా పండించే ప్రాంతాలలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో 199700 ఎకరాలలో ఈ ఏడాది పత్తి పంటను సాగు చేశారని అతివృష్టి, అననుకూల వాతావరణ పరిస్థితులలో దిగుబడులు కనిష్ట స్థాయికి పడిపోయి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైందని, పత్తిని మార్కెటు తెస్తే క్వింటా నాలుగైదు వేల నుంచి కొనుగోలు చేయడం లేదని హేమంతరావు తెలిపారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక క్వింటా కూడా ఏడువేల రూపాయలకు మించి కొనుగోలు చేయలేదంటే రైతాంగం పట్ల ప్రభుత్వ వైఖరి అవగతమవుతుందన్నారు. సిసిఐలో దళారుల హవా కొనసాగుతుందని రైతుల వద్ద పత్తి కొనేందుకు కొర్రీలు పెడుతున్న సిసిఐ దళారుల వద్ద నుంచి కొనేందుకు ఎటువంటి పేచీలు పెట్టడం లేదన్నారు. పత్తి పండించే ప్రాంతాలలో సిసిఐ కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం మార్కెట్లో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పత్తి కొనుగోళ్లను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు.

**జెసి హామీతో ఆందోళన విరమణ:**

పత్తికి గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకుంటామని జెసి హామీ ఇవ్వడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులు కొనుగోల విరమించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెంచుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి రైతుల సమస్యలను వివరించారు. సిఐ దామాల రమేష్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, నాయకులు అడపా రామకోటయ్య, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, రవీంద్ర బాబు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వీరభద్రం, కూచిపూడి రవి, ఎసు, మల్లికార్జున్, శంకర్రావు, ఏనుగు గాంధీ, రామకృష్ణ, సాంబశివరెడ్డి, శశిధర్, శ్రావణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రోజెన్ బాటిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ , పరిగి కంటెస్టడ్ ఎమ్మెల్యే భేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ గచ్చిబౌలి డీఎల్ఎఫ్ రోడ్డు "ఫ్రోజెన్ బాటిల్" షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పరిగి కంటెస్టడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రవికుమార్ యాదవ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడు తూ యువత ఈ విధంగా అభివృద్ధి చెందడం సరైన విధా నమని అన్నారు. ధర్మబద్ధంగా ఏ పనినైనా శ్రద్ధతో చేసుకోవాలని ముందుకు సాగాలని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మా ట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలి నేటి యువ తకు ఆదర్శంగా బతుకుతాను తమ సొంత కాలపై తాము నిలబడాలని వ్యాపార దిశగా అడుగులు వేసి అంచలం చెలుగా ఎదగాలని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ ఫ్రోజెన్ బాటిల్ షాపు ఇంతకింతకు అభివృద్ధి చెందాలని ప్రోప్రైటర్‌కు మంచి జరగాలని అన్నారు. వారు వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నందా కుమార్ యాదవ్, బెబ్బులి రాజా, గోకుల్ యూత్ వ్యవ స్థాపక అధ్యక్షులు నేర్సు శ్రీధర్ యాదవ్, పాములేటి యా దవ్, గంగాల చంద్రశేఖర్ యాదవ్, స్నేహితులు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన విక్టర్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథి క్రీడా శాఖ ప్రత్యేక ప్రతినిధి , సలహాదారుడు ఎంపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ .**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే టాప్-2 బ్యాడ్మింటన్ బ్రాండ్ "విక్టర్ రాకెట్స్ సెంటరు" కొండాపూర్, హైదరాబాద్ లో ప్రారంభించినందుకు ఆనందంగా ఉందని, తెలంగాణ నుండి మన భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే ప్రతి క్రీడాకారునికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం ఉంటుందన్నారు. క్రీడాకారులందరూ కష్టపడి మన రాష్ట్రానికి అలాగే మన దేశానికి క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ బ్యాడ్మింటన్ స్టార్స్ అశ్విని పొన్నప్ప, హెచ్ఎస్ ప్రణయ్ నటి రెజినా కసాండ్రా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు

**కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి అభిషేకాలు**

**ఆంజనేయ స్వామి భక్తులు భజనలు అర్చనలు అభిషేకాలు**

**కోరిన కోరికలు తీర్చే అభయాంజనేయ స్వామి దేవాలయం**





దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారిని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కిషోర్ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం ఆంజనేయస్వామి దర్శనం గావించి భక్తులు పునీతులు కావాలని తెలిపారు . కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం అని పేర్కొన్నారు. తెల్లవారుజామున అభిషేకాలు అర్చనలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు కార్తీకమాసం ఆంజనేయస్వామి పూజలు నిర్వహించి నట్లయితే అన్ని శుభాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు కార్యకర్తలు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పేరుపై ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి



**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ అనే నినాదంతో ప్రధానమంత్రి పిలుపు మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఈరోజు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు మహావీర్ హాస్పిటల్ రోడ్డులో గల మున్సిపల్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడడంతో పాటు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు.
అనంతరం అనంతగిరిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మాలలో స్థానిక కౌన్సిలర్లు చందర్ నాయక్, మోముల స్వాతి రాజ్ కుమార్, కమిషనర్ జాకిర్ అహ్మద్, నాయ కులు హసిబ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఐజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



ఎల్బీనగర్ నీలగిరి వార్త ,( నవంబర్ 5):



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనను అభినందిస్తూ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల మేధావులతో బోయిన్పల్లి లోని లిగాంధీయన్ ఐడియాలజీ సెంటర్‌లిలో నిర్వహించిన సదస్సుకు హాజరైన ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయ కులు రాహుల్ గాంధీకి స్వాగతం పలికేందుకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి నాయ కులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లడం జరిగింది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి నాగోల్ కు చేరుకున్న కార్యకర్తలు నాయకులు సికింద్రాబాద్ ప్యారడైజ్ చౌరస్తా సమీపంలోని బాలంరాయ్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ గారికి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. రాహుల్ గాంధీ గారు అందరికీ అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను చేపడుతూ.. దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారి ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పేద వర్గాలకు సామాజిక న్యాయం అందించే దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు. తరలి వెళ్లిన వారిలో నియోజకవర్గ నేతలు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలైన ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనారిటీ , మహిళా, సేవాదళ్ తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నాగుల పంచమి



**శ్రీవల్లి సేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ జమదగ్ని సమేత ఎల్లమ్మ అమ్మవారికి పంచ అమృత అభిషేకాలు**

**దేవరకొండ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నాగుల పంచమి**

**పెద్ద ఎత్తున హాజరైన మహిళలు భక్తులు**

**పుట్టకు పూజలు మొక్కులు తీర్చుకున్న భక్తులు**



దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం నాగుల పంచమి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీవల్లి సేవా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ జగదాంబ సమేత ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేక అష్టోత్తర పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత తెలిపారు. విశేషంగా భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం వందలాదిగా భక్తులు దేవాలయాన్ని సందర్శించి నాగుల పంచమి రోజున పుట్టలో పాలు పోసి అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త



కార్తీక మాసం నాగుల పంచమి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ దీప కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత తెలిపారు. మంగళవారం దేవాల యంలో ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించి సాయంకాలం ఆరున్నర గంటల సమ యంలో దంపతులచే ఘనంగా నిర్వహించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు తది తరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మశాన వాటిక చుట్టూ చెట్లను ఏర్పాటు చేయాలి





హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 5):

డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ సమీపంలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం స్థానిక డివిజన్ కార్పొరే టర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హార్టికల్చర్ అధికారులతో కలసి అభివృద్ధి పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్మశాన వాటిక చుట్టూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేలా చెట్ల తో పాటు స్మశాన వాటికలో కూడా గ్రీనరీ ఏర్పాటు చెయ్యాలని అధికా రులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ , సర్కిల్ ఇంచార్జ్ మేధా, సిబ్బంది అర్జున్ , బీజేపీ నాయకులు గంగాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత



ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్ 5):

సిఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.

# జన్మదిన వేడుకలు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర టెంట్ డెకరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ మొహమ్మద్ అంజాద్ బాయ్ జన్మదినాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు .మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# కుల సర్వే శిక్షణకు కిట్లు పంపిణీ

**మండల రెవెన్యూ అధికారి పోలే కమలాకర్**



నీలగిరి వార్త పాలకీడు

పాలక వీడు మండల స్థాయి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే శిక్షణ కార్యక్రమం,ఏన్యుమేటర్ లకు కిట్ల పంపిణి కార్యక్రమం మండల రెవెన్యూ అధికారి పోలే. కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది.వారు మాట్లాడుతూ సర్వేలు సమగ్రంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలని, జిల్లా స్థాయిలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య, మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా తయారుచేసి ప్రణాళికలను సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ షేక్ యూసుఫ్, కొండా.బాలకృష్ణ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బాలు నాయక్ చేతుల మీదుగా యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన్ సభ్యులు బాలు నాయక్ గారు మాట్లాడుతూ విద్యార్థుల క సమస్యల కోసం యూఎస్ఎఫ్ఐ ముందుండి సమస్యల పరిష్కారం చేసే విధంగా ఉండాలని అన్నారు యుఎస్ఎఫ్ఐ జాతీయ కో కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడింది. అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతోంది. దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుంది. దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు కార్చిన రూపొందించుకోవడం ఈ మహాసభ వేదిక కాబోతుంది అన్నారు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం, పట్టణ అధ్యక్షులు సౌభాన్ నేరడిగొమ్మూ మండల అధ్యక్షులు అడేపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### టిఎస్ ఆర్టిసి జెఎసి నాయకులు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 మాసాలైనా ఇంతవరకు ఆర్టిసి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, అందువలన కార్మికులు సమస్యల పరిష్కారం కోసం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, సామూహిక నిరాహార దీక్షలు చేయవలసి వచ్చిందని టిజి ఆర్టిసి జెఎసి నాయకులు ఎన్ సిహెచ్ సైదులు అన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి, స్పందన రాకపోయినందున దశలవారీ ఉద్యమాలకు జాయింట్'యాక్షన్ కమిటీ శ్రీకారం చుట్టిందని, ఆ ఉద్యమాలలో భాగంగానే సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గెజిట్ విడుదల అయినందున అపాయింటెడ్ డేట్ ప్రకటించి జీవో విడుదల చేయాలని అన్నారు. ట్రేడ్ యూనియన్ లను పునరుద్ధరించడం, 2021 వేతన సవరణ చేయడం , 2017 వేతన సవరణ ఎరియర్స్ ఇస్తూ అలవెన్స్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు బస్సులు రద్దు చేస్తూ ఆర్టీసికి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, కొత్త నియామకాలు చేపట్టాలని అన్నారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతినెల 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, మహాలక్ష్మి మహిళా ప్రయాణీకులకు జీరో టికెట్ బదులు ఉచిత్ బస్ పాస్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డ్రైవర్, కండక్టర్, మెయిన్‌టెనెన్స్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సిసిఎస్ మరియు పిఎఫ్‌లకు బకాయిలు చెల్లింపు మొదలైన సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని వినతిపత్రం అందజేసినారు. . ఈ కార్యక్రమంలో జేఎసి కన్వీనర్ ఎన్ సి హెచ్ సైదులు, ఎమ్ లచ్చయ్య, సేవ్య, జె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో వుండాలి

### డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా అంబేద్కర్ నగర్ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ఆషాడే నిర్వహణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం పాల్గొని ఆశాలు గ్రామాల్లో నిర్వహించు ఆరోగ్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకి ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి కావలసినటువంటి చిరు వ్యాధుల సేవలు సలహాలు మరియు సూచనలు ఆరోగ్యపరమైన ముందు జాగ్రత్తలు తెలియజేయాలని వివిధ రకాలైన కుటుంబ ఆరోగ్య సర్వేలను నిర్వహించి ఆరోగ్య కార్యకర్తలకు అందజేయాలని, కుటుంబ వివరాలను ఆన్ లైన్లో పొందుపరచాలని తగిన నిజమైన సమాచారం ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని గర్భిణీ సేవలు బాలింత సేవలు వ్యాధి నిరోధక టీకాల సేవలు జనన మరణ నమోదులు సాంక్రమిక అసంక్రమిక సీజనల్ వ్యాధుల సర్వేలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేపించాలని అన్నారు. ఆసుపత్రి కాన్పులు చేయించాలని, సాధారణ కాన్పులు జరిపించుకునేలా ప్రోత్సహించి అవగాహన కల్పించాలని, గర్భిణీలకు బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని అవసరమైన మందులను ఎప్పటికప్పుడు అందించాలని, చిన్నపిల్లలకు సరైన టైంలో సరైన మోతాదులో టీకాలు ఇప్పించాలని చెప్పారు. ఆశాలు ఆరోగ్య కార్యకర్తలకి తగిన సమాచారాన్ని వెనువెంటనే అందించాలని ఆశా కార్యకర్తలు గవర్నమెంట్ రూపొందించినటువంటి ఆశా కార్యకర్తల ఫీల్డ్ సర్వే బుక్కులలో సమగ్రంగా పొందుపరచాలని ఆన్ లైన్ డేటా నిర్వహించాలని అన్నారు. ఆన్ లైన్ డేటా సర్వీసెస్ నిర్వహించడంలో ఆలసత్వం జరిగితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఆశ కార్యకర్తలు ఎప్పటికప్పుడు డ్యూ లిస్టు జాబితాలను తయారు చేసుకొని తమ పరిధిలోని వారందరికీ సరియైన సమయంలో టీకాలు ఇప్పించుకునేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న రుగ్మతులను చికిత్స అందించాలని సాంక్రమిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా వారికి తగిన చికిత్స అందేలా చూడాలని వెంటనే చికిత్స అందేలా చూడాలని ఆషా కార్యకర్తలు సమయపాలన క్రమం తప్పకుండా పాటించాలని లేనిచో శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో బిపి షుగర్ వ్యాధుల మందులను వెంటనే అందించాలని మలేరియా విష జ్వరాలను సర్వే నిర్వహించాలని చెప్పారు. క్షయ వ్యాధి ఫైలేరియా థైరాయిడ్ లెప్రసీ వ్యాధి నిర్ధారణ టెస్టులు చేయించి చికిత్స అందేలా చూడాలని ఆశా కార్యకర్తలు చేసిన ప్రతి పనిని తమ గవర్నమెంట్ సర్వీస్ బుక్కులలో ఎప్పటికప్పుడు ఎక్కించాలని తదుపరి ఆన్ లైన్ చేపించాలని సూచించారు. ఎప్పుడు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయండి




### పల్లా నరసింహారెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అధ్యక్షతన సిపిఐ దేవరకొండ నియోజకవర్గం మండలాల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ నరసింహారెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగనా నిలబడిందని ప్రజల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ ఈ సంవత్సరం డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున 100 సంవత్సరాల వేడుకలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో దున్నేవారికి భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వేటి చాకిరీ విముక్తి కోసం సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరో అమరులు అయ్యారు అని భారత దేశ పరిరక్షణ కోసం దేశ సంపాదన



కాపాడడం కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లిసిపిఐ జిల్లా సహాయకార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామావత్ అజయ్ నాయక్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనుద్దీన్ దీప సుదర్శన్ రెడ్డి ఎస్ కనకాచారి తూమ్ బుచ్చిరెడ్డి పోలే వెంకటయ్య గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి బొమ్మ అచ్చయ్య జయరాములు నూనె రామస్వామి వలమల్ల ఆంజనేయులు విజయేందర్ రెడ్డి శైలేష్ పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది





### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### ప్రజాప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజక వర్గంలోని ప్రజలు ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ, నియోజక వర్గంలోని పలువురు గ్రామానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన దాదాపు 17 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు చెక్కులను మంగళవారం మార్కెట్ యార్డ్ క్యాంప్ కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు, అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా, తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజి జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,బుజ్జి లచ్చిరాం నాయక్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,శిరందాస్ కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, నాగభూషణం, బాధ్య నాయక్,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, యుగంధర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,కొండల్ యాదవ్, బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్,పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ డబ్బులు రాలేదు.. కాని ఇఎమ్ ఐలు కట్ అవుతున్నాయి.. లబోదిబో అంటున్న భాధితులు

### బ్యాంకు మేనేజర్ చేసిన మోసానికి మమ్ములను భాధ్యులను చేయవద్దు

### కొత్తరకం మోసంతో దాగా పడిన ప్రభుత్వ ఉద్యోగులు... న్యాయం చేయాలని ఎస్బిఐ రీజనల్ బ్రాంచ్ ముందు ఆందోళన

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట ఎస్బిఐ హైవే బ్రాంచ్ లో మేనేజర్ గా 2023 జనవరి నుంచి పనిచేసిన సైదా అనే వ్యక్తి సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసి పర్సనల్ రుణాలు ఇస్తామని చెప్పి సాలరీ స్టేట్ మెంట్ లు తీసుకుని దాదాపుగా 33 మందికి ప్రతి ఒక్కరికి 15 లక్షల వరకు రుణం మంజూరు చేశారు. తరువాత వారి వారి ఖాతాలో జమ చేశారు. కాని వెంటనే వారి ఖాతాల నుండి తన ఖాతాలోకి బదిలీ చేసుకున్నారు. మరుసటి రోజు బ్యాంకు కు వెళ్లి ఉద్యోగులు రుణం గురించి అడిగితే మీ ఖాతాలలో తప్పు గా పడిందని, రుణం రాలేదని అన్నారు. తరువాత కొన్ని నెలలు 33మంది రుణాలకు సంబంధించిన ఇఎమ్ ఐలు తానే చెల్లించి ఎవరికి అనుమానం రాకుండా వ్యవహారం నడిపించారు. తరువాత జూన్ 2023 లో సదరు మేనేజర్ మీద గతంలో పనిచేసిన రామాంతపూర్ బ్రాంచ్ లో చేసిన ఇటువంటి ఫ్రాడ్ లు బయటకు రావడంతో అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో సూర్యాపేట లో జరిగిన మోసం కూడ బయటకు వచ్చింది... అప్పటి నుండి ఉద్యోగుల జీతాల నుండి ఇఎమ్ ఐలు నెలకు 20,000/- నుండి 30,000/- వరకు కట్ అవడంతో ఉద్యో గులు భయాందోళన చెందారు. సూర్యాపేట ఎస్బిఐ ఆర్ ఎమ్ కు ఫిర్యాదు




చేయడంతో వారు స్థానిక పోలీసు స్టేషను నందు మోసపూరిత ఆర్థిక నేరాల కింద కేసు నమోదు చేశారని, దర్యాప్తు జరుగుతుందని ఎస్బిఐ రీజనల్ మేనేజర్ తెలిపారు.

తమ ఖాతాలలో రుణాలు మంజూరు చేసినట్లు చూపించి వాటిని స్వాహా చేసిన మేనేజర్ పై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని, తమ జీతాల నుండి ఇఎమ్ లు కట్ చేయడం నిలిపివేయాలని బాధితులు డిమాండ్ చేశారు. బాధితులలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు వున్నారు. ఎస్బిఐ ఎజిఎమ్ కు కూడ తాము ఫిర్యాదు చేశానని భాధితులు తెలిపారు.



నీలగిరి వార్త

మన నాగిరెడ్డిపేట్ మండలంలోనీ నాగిరెడ్డిపేట్ గ్రామంలో మత్స్యకార సంఘం తరపున జగ్గి చెరువులో మన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మదన్మోహన్ గారి ఆదేశాల మేరకు 100% ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరిగింది అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు 100% ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల లక్ష్మణ్ ఠాగూర్ ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపేట్ గ్రామ మండల డిస్ప్లినరి కమిటీ సభ్యులు రామచందర్ రెడ్డి కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్ నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షులు సాయ గౌడ్ జిల్లా మత్స్యకార డైరెక్టర్ బెస్త సాయిలు మరియు సీనియర్ నాయకులు ఫరూక్ సాబ్ గులాం హుస్సేన్ గణేష్ వెంకట్ మల్లేశం విట్టల్ మధు సందీప్ సన్నీ మసూద్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయాబెటిక్ రక్తపరీక్షలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కటకం శ్రీనివాస్ నేతృత్వంలో డయబేటిక్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాస్ కోశాధికారి వరాల వెంకటకృష్ణ మాజీ అధ్యక్షులు సామ వీర రమణ మారం కుమార్ రామతీర్థపు రాజు తదితరులు పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగ 80 మందికి డయాబెటిక్ టెస్టు నిర్వహించి ముగ్గురికి షుగర్ నిర్ధారణ చేయడం జరిగింది అని శ్రీనివాస్ తెలిపారు.

## మామిడిపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కొమరపేట మండలం రాజన్న ఆలయ దత్తత దేవాలయం మామిడిపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూమ్ సహాయమంత్రి బండి సంజయ్ .

కేంద్ర హెూం సహాయమంత్రి బండి సంజయ్ కి ఆలయ అర్చకుల స్వస్తి వేదమంత్రోత్సరణ లతో స్వాగతం పలికినారు స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్ ఏఈఓ బి శ్రీనివాస్ లతో పాటుగా బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ చెన్నమనేని వికాస్ కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



ఎల్లారెడ్డి నీలగిరి వార్త

ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డుల పరిధిలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు పట్టణంలోని 8, 9, 10వ వార్డుల పరిధిలో సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఏఈ శ్రీకాంత్, కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, పోచయ్య సుభాష్ అప్ప తదితరులు ఉన్నారు.

## నిఘా నేత్రాలు అనివార్యం: ఎస్సై రాజశేఖర్



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీ లో నిఘా పరికరాలు ఏర్పాటు చేసుకోవడం కోసం కాలనీ సొసైటీ సబ్యులు మంగళవారం ఎస్సై రాజశేఖర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రాణహిత కాలనీలో కొందరు యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని మంద వేణుగోపాల్ రెడ్డి ఎస్సైకి వివరించారు. కాలనీలో నిఘా పరికరాలు ఏర్పాటు చేసుకోవడం కోసం పోలీస్ వారి సహకారం ఉంటుందని బాధ్యతగా వేణుగోపాల్ ముందడుగు వేయడం గొప్ప విషయం అని ఎస్సై రాజశేఖర్ అభినందించారు.

## ఏడు క్వింటాల బియ్యం పట్టివేత..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రిలో అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున పట్టణంలోని మేకల మండి ప్రాంతం నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న ఏడూ క్వింటాల బియ్యం, వాహనాన్ని టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్, ఎస్సై లచ్చన్న ఇతర సిబ్బంది గుర్తించి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల స్థానాలకు ఓటరు నమోదు కార్యక్రమం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ఆఖరు 6 వ తేదీన నవంబర్ పట్టబద్రులు ఉపాధ్యాయులు ఓటరు నమోదుకై మాజీ కరీంనగర్ -మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల స్థానాలకు ఓటరు నమోదు కార్యక్రమం గడువు తేది:-6-11-2024 న ఆఖరు తేది అయినందున హర్హత కలిగిన పట్టబద్రులు మరియు ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుచున్నాను పట్టబద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు ఆశించినంతగా జరగలేదని ఓటరు నమోదుకు గడువును పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరడం జరిగింది కానీ ఇంకా ప్రభుత్వము నుండి కానీ రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి కానీ నేటి వరకు స్పష్టత రానందున గడువు ఈ నెల 6 వ తేదీతో ముగియనున్నందున అర్హులైన పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులు తప్పని సరిగా గడువు లోపున ఓటరుగా నమోదై కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ఓటరు లిస్ట్ ను పరిశీలించి నమోదుకు మరింత గడువును పెంచాలని ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘాన్ని కోరుచున్నాను ఎది ఏమైనప్పటికీ ప్రస్తుతం ఎన్నికల సంఘం విధించిన గడువు నవంబర్ 6 వ తేదీ లోపున ఓటరుగా నమోదు చేసుకోవాలని మరొక మారు పట్టభద్రులను ఉపాధ్యాయులను కోరుచున్నాను అని తెలిపారు.

## కరీంనగర్ పట్టణ వైశ్యులకు విజ్ఞప్తి చేసిన నంగనూరి రాజేందర్ గుప్తా

నీలగిరివార్త కరీంనగర్:-



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగన కార్యక్రమంలో వైశ్యులంతా విధిగా పాల్గొని కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని. కులగనన కులం ఏమని నమోదు చేసుకోవాలని చాలా మంది మదిలో ప్రశ్న ఉందని . రాష్ట్రంలోని వైశ్యులంతా ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఆర్యవైశ్యులుగా నమోదు చేసుకోవాలని దీనివలన రాష్ట్రంలో ఉన్న వైశ్య సంఖ్య బలం ఎంత ఉందన్న విషయం ప్రభుత్వానికి తెలుస్తుంది అని తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా వైశ్య సంఖ్యా బలం కూడా పెరుగు తుందని నంగనూరి రాజేం దర్ తెలియజేయడం జరిగింది.

## వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడాలి



### సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అమరవీరుల స్థూపం వద్ద సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మహాలక్ష్మి వీధిలో ముగ్గురు పిల్లలను వీధి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయని 6 నెలల క్రితం మాదరి గల్లీ శుభాష్ నగర్లో సైతం 15 మందిని వీధి కుక్కలు కరవడం జరిగిందని 6 నెలలుగా మున్సిపల్ కమిషనర్ కి వీధి కుక్కలను తొలగించి ప్రజలను కుక్కల బారినుండి కాపాడాలని లెటర్లు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా నిర్లక్షమే కనబడుతోందని అన్నారు అదే విదంగా హరితహారం పేరుతో కేసీఆర్ గారి పుణ్యమా అని రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లు ప్రజలకు శ్వాసకోశ సంబంధ సమస్యలు అనారోగ్యాన్ని కల్గిస్తున్నాయని ప్రపంచ వ్యాప్తంగా చెప్పిమప్పటికి మున్సిపల్ శాఖ వారికి లెటర్లు ఇచ్చి చెప్పినప్పటికీ కోనోకార్పస్ చెట్లను తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రపంచ వ్యాప్తంగా కోనోకార్పస్ పై నిషేధం విధించారని పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో సైతం తొలగించారని ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడకుండా తక్షణమే ప్రాణాంతక కోనోకార్పస్ చెట్లను వేములవాడలో మున్సిపల్ వారు తొలగించాలని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య కోరేపు క్రాంతి పెంట మల్లయ్య రాజు పెంట గణేష్ శేఖర్ రాజన్న పాశంగంగయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యానికి మేలు: దేవేందర్





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో డబ్లూ పి ఎస్ %డ% జి ఎ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న కంపెనీ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్లు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఏరియా జనరల్ మేనేజర్ గజర్ల దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని 11 ఏరియాల నుంచి వచ్చిన క్రీడాకారులకు, ఏరియాల స్పోర్ట్స్ సూపర్వైజర్లకు, అధికారులకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటల ద్వారా మానసిక మరియు శారీరక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందని అన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు అందరూ స్పోర్ట్స్ మ్యాన్ స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని గెలుపు ఓటములను సమానంగా భావించాలని అన్నారు. కంపెనీ స్థాయి ఆటలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలలో తమ ప్రతిభను కనబరిచి సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. మంగళవారం బుధవారం రెండు రోజుల పాటు టోర్నమెంట్ జరుగుతోందని పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతిలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, సి యం ఒ ఎ ఐ అధికారి పైడిశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాం సుందర్, స్పోర్ట్స్ సమన్వయకర్త . యం.కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కార్పొరేట్ పాస్నెట్, క్రీడల సూపర్వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, హెచ్ రమేష్, పి.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, క్రీడల కోఆర్డినేటర్ యస్. శివ కృష్ణ, జనరల్ క్యాప్టన్ సాక శ్రీనివాస్ మరియు అన్ని ఏరియాల క్రీడాకారులు, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు..

## వరి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, రైతులకు సమస్యలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలి





### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వరి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, రైతులకు సమస్యలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున లింగంపేట్ మండలం కేంద్రం, మంగారం గ్రామం, నాగిరెడ్డి పేట్ మండలం తాండూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం ను పరిశీలించి కాంటా వేయాలని, బస్తాల్లో నింపిన ధాన్యం ను సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సంబంధించిన వరి ధాన్యం సేకరణ, బ్యాంకు ఖాతా, తదితర వివరాలను ట్యాబ్ లో నమోదు చేయాలని అన్నారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో చెల్లింపులు జరిగేవిధంగా చూడాలని అన్నారు. అనంతరం లింగం పేట్ బావిని కలెక్టర్ పరిశీలించి, టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయాలని, కాటేజ్ లు ఏర్పాటుకు ప్రతిపాద్దించాలని అన్నారు. బావిలో ఉన్న చెత్తను తొలగించాలని, సమీపంలో మొక్కలు నాటి సంరాక్షించాలని అన్నారు. నాగన్న బావి చూడడానికి వచ్చిన పాఠశాల చిన్నారులతో మాట్లాడుతూ, పురాతన బావి గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, స్థానిక తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ నందు ఉంచి కేసులు నమోదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గత కొన్ని రోజుల నుండి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాల చేత వదిలివేయబడిన మోటారు సైకిల్ లను పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఉంచి, అట్టివాటి యజమానుల గురించి విచారించగా సంబంధిత వ్యక్తులు రానందున, ఇట్టి వాహనాలను వదిలివేయబడిన మరియు యజమానులు లేని వాహనాల కింద గుర్తించి, వీటిపై తగు చర్య గురించి కేసు చేయబడింది..

ఈ కింద తెలిపిన (79) వాహనాల యజమానులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ కామారెడ్డి టౌన్ నందు తెలుపగలరని సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం

### డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేసిన దళిత మోర్చా నేత సంటి మహేష్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గ పర్యటనను విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేములవాడ రెండవ బైపాస్ రహదారి వద్ద బండి సంజయ్ కి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పర్యటన విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు. వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ బండ మల్లేశం రేగుల సంతోష్ బాబు గోపు బాలరాజు చిక్కుడు మల్లేశం రేగుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలల్లో మంగళవారం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చదరంగం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మహ్మద్ సిరాజ్ ఉర్ రహమాన్, ఫణి రాజ్ లు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరాజ్ ఉర్ రహమాన్, ఫణి రాజ్ లు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాలబాలికలకు జోనల్ స్థాయి పోటీలను జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సుమారు ఎనభై మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లుల శివ, నల్లుల శంకర్, వెంకటేష్, ఈగ కనకయ్య, కల్పనా, రవిందర్, కుమార్, రేణుక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మూడవ జూన్ రామాలయం నివాసి గురిజాల మొగిలి 60 మంగళవారం ఉదయం రవేంద్ర ఖని రైల్వే స్టేషన్లలో రైలు కింద పడి బల వన్మరణానికి పలుపడిన ఘటన చోటుచేసుకుంది. కేకే ఉపరితల గనిలో ఎలక్ట్రిషన్ విధులు నిర్వహిస్తున్న మొగిలి గుండెసంబంధిత జబ్బు,పక్షవాతం వం టి అనారోగ్య సమస్యలతో వ ు వా డ ే ళ ్ ు ్ గా బా ధ ప డ ు త ు న్నా ర ు. మెడికల్ బోర్డుకు వెళ్లిన కారుణ్య నియామకం క్రింద కుమారుడికి ఉద్యోగం రాకపో వడంతో తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. రిటైర్మెంట్ సమయం దగ్గర పడుతుండటం దానికి తోడు అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

## మంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను ప్రభుత్వ సలహాదారు మొహ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కావాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందిస్తూ 20 కోట్ల సీఆర్ఆర్ నిధులు మంజూరు చేశారు. అడిగిన వెంటనే కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన మంత్రి సీతక్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.